ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 28.07.2025 సమయం 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ శక్తి సామర్థ్యాలను విజయవంతంగా నిరూపించిన ఆపరేషన్ సిందూర్ సైనిక చర్యపై లోక్ సభలో ఈరోజు ప్రత్యేక చర్చను చేపట్టారు.
2. గత ప్రభుత్వ కాలంలో ఎస్.టి. ఉప ప్రణాళిక నిధులను దారి మళ్ళించారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క ఆరోపించారు.
3. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న వివిధ చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి చేసి టూరిజం సెక్టార్‌ను బలోపేతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.
4. తనపై జరిగిన జ్యుడిషియల్ విచారణను సవాల్ చేస్తూ న్యాయమూర్తి యశ్వంత్ వర్మ దాఖలు చేసిన పిటీషన్ పై సుప్రీంకోర్టు ఈరోజు వాదనలు వినడం ప్రారంభించింది.

LS-SINDOOR

పెహల్గావ్ ఉగ్రవాద దాడికి గట్టి ప్రతిస్పందనగా మన దేశం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ పై లోక్ సభలో ఈరోజు ప్రత్యేక చర్చ చేపట్టారు. రక్షణ శాఖ మంత్రి రాజనాధ్ సింగ్ చర్చను ప్రారంభిస్తూ... ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదని, మన దేశ సార్వభౌమాధికార శక్తిసామర్థ్యాల విజయవంతమైన ప్రదర్శన అని అన్నారు. ప్రజల పట్ల మన దేశ తీవ్రవాద వ్యతిరేక విధానం పట్ల ప్రభుత్వానికి గల బాధ్యతకు ఒక తార్కాణమన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా దేశ సాయుధ బలగాలు ఖచ్చితత్వంతో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాయని తెలిపారు. ఈ దాడిలో వందమందికి పైగా ఉగ్రవాదులు, వారి శిక్షకులు, లష్కరే తోయిబా, హిజ బుల్ ముజాహిద్దీన్ వంటి ఉగ్రవాద సంస్థల అనుచరులు హతమయ్యారని రాజ్ నాధ్ సింగ్ తెలిపారు.

NSD

RS

ఇలా ఉండగా, రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యుల గందరగోళం మధ్య సభ రేపటికి వాయిదా పడింది. అంతకుముందు 2వ వాయిదా తర్వాత సభ మధ్యాహ్నం రెండు గంటలకు తిరిగి సమావేశమైనప్పుడు, సభాధ్యక్షులు భువనేశ్వర్ కలీట 2025 సముద్రమార్గ వస్తు రవాణా బిల్లును చేపట్టడానికి ప్రయత్నించగా, ప్రతిపక్ష సభ్యులు నిరసన తెలిపారు. దీంతో సభను రేపటికి వాయిదా వేశారు.

NSD

SEETHAKKA

గత ప్రభుత్వ కాలంలో ఎస్.టి. ఉప ప్రణాళిక నిధులను దారి మళ్ళించారని, ఇలాంటి తప్పులను మళ్ళీ జరగనీయరాదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క

అన్నారు. షెడ్యూల్ తెగల కుటుంబాల గృహ నిర్మాణ పథకం కోసం బడ్జెట్ కేటాయింపులు పెంచాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు తెలిపారు. ఈరోజు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్ లో నిర్వహించిన ఏడవ గిరిజన సంక్షేమ సలహా మండలి సమావేశంలో ఆమె గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... నిధుల మళ్ళింపు కారణంగా గిరిజన ప్రాంతంలో రోడ్లు, వంతెనలు వంటి మౌలిక సదుపాయాలను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం గిరిజన సలహా మండలి సమావేశాన్నీ పూర్తిగా విస్మరించగా, ఐదు సంవత్సరాల తర్వాత గిరిజన సలహా మండలి సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఎస్టీల కష్టాసుఖాలు చర్చించడానికి ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

PN

ఖమ్మం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న వివిధ చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి చేసి టూరిజం రంగాన్ని బలోపేతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఈరోజు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఎం.డి. వల్లూరి క్రాంతి, జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లాలో పర్యావరణ, దేవాలయ పర్యాటకాన్ని అభివృద్ధిపరిచే ప్రణాళికలను సిద్ధం చేయాలని రాష్ట్ర మంత్రులు ఆదేశించారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చే నెలలో ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారని, టూరిజం ప్రాజెక్టులకు సంబంధించిన ప్రదేశాలను సందర్శించే అవకాశం ఉన్నందున, తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

పిఎన్

జోగులాంబ గద్వాల్

జోగులంబ గద్వాల జిల్లా పత్తి రైతులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని విత్తన కంపెనీలను రాష్ట్రవ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఈరోజు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్షాసమావేశంలో మంత్రి మాట్లాడుతూ గద్వాల జిల్లా రైతులు సుమారు 50వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని, నెలలు గడిచినా ఇప్పటి వరకు వారికి సంబంధిత కంపెనీలు చెల్లింపులు చేయలేదని స్థానిక ఎంఎల్ఏ కృష్ణామోహన్‌రెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు.

పిటిసి జోగులాంబ గద్వాల్

వికారాబాద్

వికారాబాద్ జిల్లా తాండూరులో రేపు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన చేపడతారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి పర్యటన కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. రేపు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడా పర్యటనలో పాల్గొంటున్నట్లుగా స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... తాండూరు నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా 2 వందల కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా నియోజకవర్గానికి మంజూరైన సుమారు 20 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న కొండాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్, చెన్ గెస్పూర్ సబ్ స్టేషన్, నారాయణపూర్ సబ్ స్టేషన్, బెల్కటూర్ సబ్ స్టేషన్, పాషాపూర్ సబ్ స్టేషన్, హాజీపూర్ సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన చేయనున్నారు.

స్ట్రింగర్ వికారాబాద్

SBI

ఆర్థిక సమ్మిళిత పథకాలు పూర్తిగా సఫలీకృతమయ్యేందుకు రాష్ట్రంలో ఇప్పటివరకు 30 శాతం పైగా గ్రామ పంచాయితీల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. పేదల కోసం ఉద్దేశించిన పిఎమ్ జన్ ధన్ యోజన, పిఎమ్ సురక్షా యోజన, పిఎమ్ జీవనజ్యోతి బీమా, అటల్ పింఛన్ యోజన మొదలైన పథకాల ప్రచారం సెప్టెంబర్ చివరి వరకు కొనసాగుతుంది. హైదరాబాద్ లో ఈరోజు మీడియా సమావేశంలో ఎస్.బి.ఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాధాకృష్ణన్, పిఐబి ఏడిజి శృతి పాటిల్ తో కలిసి మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. 12 వేల 708 గ్రామాలకు గాను, 4400 గ్రామాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

(సౌండ్ బైట్ రాధాకృష్ణ)

MSL

SC JUSTICE VERMA

న్యాయమూర్తి యశ్వంత్ వర్మ దాఖలు చేసిన పిటీషన్ పై సుప్రీంకోర్టు ఈరోజు వాదనలు వినడం ప్రారంభించింది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన యశ్వంత్ వర్మ తనపై జరిగిన అంతర్గత న్యాయ విచారణను సవాల్ చేస్తూ ఈ పిటీషన్ ను దాఖలు చేశారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో సగం కాలిపోయిన కరెన్సీ నోట్లు బయటపడ్డాక తన ప్రవర్తనను ఆక్షేపిస్తూ, ఈ విచారణలో దోషిగా నిర్ధారించినందుకు ఆయన పిటీషన్ వేశారు. ఈ కేసుపై వాదనను విన్న సుప్రీంకోర్టు బుధవారానికి వాయిదా వేసింది.

NSD

షబ్బీర్ అలీ

ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం

పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన కొత్త రేషన్ కార్డులను జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఈరోజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, గడిచిన 13 సంవత్సరాల తరువాత ప్రజల కొత్త రేషన్ కార్డుల కలను రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. జిల్లాలోనే 11,852 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని తెలిపారు.

(సౌండ్ బైట్...షబ్బీర్ అలీ)

పిటిసి మంచిర్యాల

HARISH RAO

సంగారెడ్డిలోని సగాచి పరిశ్రమ దుర్ఘటన విషయంలో ప్రభుత్వం అమానుష వైఖరిని అవలంభిస్తోందని మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్ ఎమ్.ఎల్.ఏ హరీష్ రావు విమర్శించారు. మృతుల కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగేంతవరకు బి.ఆర్.ఎస్ పార్టీ పోరాడుతుందని అన్నారు. మృతులకు కోటి రూపాయలు, గాయపడ్డ వారికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినా, ఇప్పటివరకు బాధితులకు అందలేదని విమర్శించారు.

పిటిసి సంగారెడ్డి

JAIPAL REDDY

మాజీ కేంద్రమంత్రి, సూదిని జైపాల్ రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ నక్లెస్ రోడ్డులోని స్ఫూర్తి స్థల్ లో ఆయన సమాధి వద్ద  శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తదితరులు

నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ... జైపాల్ రెడ్డి తెలంగాణ ముద్దు బిడ్డని, ఆయన చేసిన సేవలకు ప్రజలు ఎల్లప్పుడూ గుర్తు చేసుకుంటారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సందేశమిస్తూ... రాష్ట్ర, దేశ రాజకీయాల్లో లోతైన అవగాహన ఉన్న వ్యక్తి జైపాల్ రెడ్డి అని నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి ప్రజా సేవలో అచంచలమైన నిబద్ధతను కనబర్చారని కొనియాడారు.

MIDDAY

**CLOSING**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**JAIPAL REDDY:** The State government observed the sixth death anniversary of former Union Minister Jaipal Reddy at Spoorthi Sthal on PV Narasimha Rao Marg at Necklace Road in Hyderabad today. Telangana Legislative Council chairperson Gutha Sukender Reddy, Assembly Speaker Gaddam Prasad Kumar and cabinet minsiters, former Governor Bandaru Dattatreya and BC Commission Chairman Niranjan paid floral tributes at the memorial. Speaking on the occasion, Minister Komatireddy Venkat Reddy described Jaipal Reddy as the beloved son of Telangana and said his legacy remains everlasting. Chief Minister Revanth Reddy in his message, paid rich tributes to the late leader, recalling Jaipal Reddy’s immense contributions to both state and national politics. The Chief Minister said Jaipal Reddy was admired for his eloquence, sharp wit, and unwavering commitment to public service. MIDDAY 12

**SEETHAKKA:** State Panchayat Raj, Women and Child Welfare Minister Dr Danasari Anasuya Seethakka accused the previous government of diverting ST Sub-Plan funds that were meant for the welfare of tribal communities and warned the officials not to repeat past mistakes. She asserted that the current government is mulling a plan to increase budget allocations for housing schemes for ST families. The 7th Tribal Welfare Advisory Council meeting convened at Damodar Sanjeevaiah Welfare Bhavan in Masab Tank today along with Tribal Welfare Minister Adluru Laxman Kumar and Minister Seethakka. While addressing the officials, Minister

Seethakka said due to fund diversions, essential infrastructure like roads and bridges in tribal areas was neglected. (Cont…)

**(ONLY URDU)** Tribal Welfare Minister Adluru Laxman Kumar assured the gathering that all suggestions would be conveyed to the Chief Minister for necessary action. He also stressed the importance of paying bills for development works in a timely manner, adding that the delays and irregularities seen in the past will not be repeated under the current administration. (PN) 14

**WEATHER:** Light to moderate rain or thundershowers is likely to occur at isolated places over Telangana during the next seven days, Meteorological Centre said in its daily weather report today said strong surface winds are likely at isolated places in all districts of Telangana during the next five days. The southwest monsoon has remained weak over the State, it added. PN 5

-

**VENKAIAH NAIDU:** Former Vice President Venkaiah Naidu visited the Tirumala temple today and offered prayers to Lord Venkateswara. Naidu was received by Tirumala Tirupati Devasthanams (TTD) officials at the temple entrance. Later, speaking to the media, Naidu stressed that offerings made by devotees should be used solely for religious and spiritual purposes, including the improving the facilities for pilgrims. He proposed that every village should have both a school and a temple—reflecting a balanced focus on education by the government and on spiritual infrastructure by religious bodies like the Tirumala Tirupati Devasthanams (TTD). Naidu also urged VIPs to limit their temple visits to once a year, allowing greater access for ordinary devotees. DESK 10

**HARISH RAO:** Former Minister and senior BRS MLA T Harish Rao lashed out at the Congress government over its inhumane approach in handling of the Sigachi Industries accident, which claimed 54 lives a month ago in Sangareddy district. He demanded for immediate release of ex-gratia for the deceased and compensation to the victims. He cautioned government that BRS party will take up the case and fight until justice is done to the victims. He reminded despite Chief Minister Revanth Reddy announcing ex-gratia of 1 crore rupees for deceased and 10 lakh rupees for the injured, the victims did not receive any amount till date. PTC/SR8

**LS - SINDOOR:** The Lok Sabha has taken up special discussion on India's strong, successful and decisive Operation Sindoor in response to the terrorist attack in Pahalgam. Initiating the discussion in the lower house, Defence Minister Rajnath Singh said, Operation Sindoor was not merely a military action but an effective and decisive demonstration of India's sovereignty, its identity and government's responsibility towards the citizens and its policy against terrorism.

Singh said, launched, Operation Sindoor was a well-coordinated strike carried out by the country's Armed Forces hitting nine terrorist infrastructure with precision. The Minister highlighted that in the strike more than hundred terrorists, their trainers and handlers were killed in which most of them were linked to terrorist organisations such as Jaish-e-Mohammed, Lashkar-e-Taiba, and Hizbul Mujahideen. (**BYTE – R.SINGH) NSD 12**

-

**RS:** Meanwhile the Rajya Sabha was adjourned for the day following opposition's uproar on various issues. Earlier, when the Upper House met at 2:00 PM after the second adjournment, presiding officer Bhubaneswar Kalita tried to take up the Carriage of Goods by Sea Bill, 2025 for consideration and passing but the opposition continued with their protest. Amid din the Chair adjourned the House for the day. **NSD 5**

**CHESS**: Divya Deshmukh became the fourth Indian woman to earn the title of Grandmaster with her victory at the FIDE Women's World Cup 2025 today. Divya secured the title after her victory over fellow Indian Koneru Humpy in the final of the FIDE Women's World Cup in Batumi in Georgia.NSD 4

**CYBERABAD:** The Cyberabad police have launched its newly designed official website to enhance transparency and strengthen citizen-centric service delivery. The website is designed to be accessible and easy to navigate for citizens of all age groups and important alerts and information are updated promptly to ensure the public is always informed. Cyberabad Police Commissioner Avinash Mohanty said the website serves as a critical information portal designed to provide essential services and updates to the citizens of Cyberabad. The key features which stand out are - new citizen feedback QR scanner, enabling citizens to give feedback on the working efficiency of the police officials. PN 9

**SC JUSTICE VERMA :**The Supreme Court today began hearing a petition filed by Justice Yashwant Varma of the Allahabad High Court. Justice Varma is challenging the findings of an in-house judicial inquiry that found him guilty of misconduct after half-burnt currency notes were discovered at his official residence in Delhi. After hearing initial arguments, the Bench adjourned the case. The hearing will now resume on Wednesday. A bench comprising Justices Dipankar Datta and A.G. Masih posed sharp questions over the petition's framing and the conduct of the judge. The petition seeks to invalidate the internal panel's findings and the

subsequent recommendation for Justice Varma's removal by then Chief Justice of India Sanjiv Khanna. NSD 10

**SBI :** An Intense campaign has been held in over 30 percent Gram Panchayats in the State so far, for the saturation of Financial Inclusion Schemes. The campaign will continue till the end of September for promoting saturation of the Financial Inclusion schemes, like PM Jan Dhan Yojana, PM Suraksha Bima Yojana, PM Jeevan Jyoti Bima Yojana and Atal Pension Yojana, especially for the poor. Addressing the media conference in Hyderabad today, SBI Chief General Manager Radhakrishnan along with PIB ADG Shruti Patil, informed this. He said the awareness campaigns have been held at 4,400 gram panchayats out of the total over 12 thousand 708. (Soundbyte- Radhakrishnan)—MSL 9

**HEADLINES**

1. Lok Sabha takes up special discussion on India's strong, successful and decisive Operation Sindoor today.
2. The Supreme Court begins hearing a petition filed by Justice Yashwant Varma challenging findings of an in-house judicial inquiry that found him guilty of misconduct.
3. State Panchayat Raj Minister Dr Danasari Anasuya Seethakka accuses previous government of diverting ST Sub-Plan funds meant for the welfare of tribal communities.
4. The State government observes the sixth death anniversary of former Union Minister Jaipal Reddy.

**ORDER**

LS SINDOOR – RS – SC JUSTICE VERMA – SEETHAKKA – VENKAIAH NAIDU

**BREAK**

HARISH RAO — SBI - JAIPAL REDDY –WEATHER – CHESS — CYBERABAD - OTHER ITEMS IF ANY…..